01ATP05F_01ATP05F.qxd 05-01-2024 PM 11:46 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 06 జనవరి 2024 | పేజీలు : 04

సాగునీటి సాధనకు చేసిన కృషి మరువలేనిది

- జిల్లా అభివృద్ధిపై అనంత వెంకటరెడ్డి ముద్ర ప్రత్యేకమైనది - అనంత వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం - ఘనంగా అనంత వెంకటరెడ్డి 24వ వర్ధంతి వేడుకలు

అనంత వెంకటరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతలు , అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న తనయుడు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త

జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికై సాగునీటిని తీసుకురావడంలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి చేసిన కృషి మరువలేనిదని పలువురు వక్తలు కొనియాడారు. దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి 24వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి, రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, అనంత వెంకటరెడ్డి తనయుడు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగర మేయర్ వసీం, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పలువురు నేతలు నివాళులు అర్పించారు. అదే విధంగా రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమగ్గ, ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి కుటుంబీకులతోపాటు అనంతపురం నగరంతోపాటు పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన అనంత వెంకటరెడ్డి శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు తరలివచ్చి నివాళులు అర్పించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తనయుడు కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధికి తన తండ్రి చేసిన సేవలను గుర్తించి దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారని, అయితే మహానేత వైఎస్ఆర్ మరణానంతరం అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు కుట్రతో హంద్రీనీవా పథకానికి తమ తండ్రి పేరును తొలగించారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే తిరగి ఆ పథకానికి అనంత వెంకటరామిరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా మార్పు చేస్తూ జీవో జారీ చేశారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితానికి మార్గ దర్శకులు తన తండ్రి అనంత వెంకటరెడ్డి చూపిన మార్గమే కారణమని పేర్కొన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. రాయలసీమలో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీగా మూడు పదవులు నిర్వహించిన ఏకైక నాయకుడు దివంగత నేత అనంత వెంకరెడ్డి మాత్రమే అన్నారు. ముఖ్యంగా జిల్లాలోకరువు నివారణ కోసం డిపిఎపి, డిడిపి పథకాలను తీసుకొచ్చిన ఘనత దివంగత నేత వెంకటరెడ్డి కృషి ఫలితమేనని పేర్కొన్నారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. దివంగత

మిగతా 4 లో...

ఎమ్మెల్యేకాపు రాజీనామాతో కాక లేపుతున్న రాయదుర్గం రాజకీయం

- వైసీపీ అధిష్టాన వర్గం ఒకటి అనుకుంటే ఒకటి జరిగింది - వివిధ సర్వేల్లో వ్యతిరేకతే కారణమా.. - మెట్టు వైపు మొగ్గు చూపిన అధిష్టాన వర్గం

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం విప్, రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తనకు రాయదుర్గం వైసీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించలేదని అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైసీపీ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు శు క్రవారం విజయవాడలో ప్రకటించడంతో రాయదుర్గం రాజకీయం వేడెక్కింది. రాబోయే ఎన్నికల్లో తాను రాయదుర్గం నుంచి, నా భార్యకాపు భారతి కళ్యాణదుర్గం నుంచి ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతామని కాపు పార్టీ అధిష్టాన వర్గానికి అల్టిమేటం ఇచ్చే విధంగా ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదే జరిగితే రాయదుర్గంలో పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, పార్టీ అధిష్టానవర్గం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని వైసీపీ వర్గీయులు చెబుతున్నారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై అవినీతి ఆరోపణలు ఎక్కువ రావటం, తదితర

మెట్టు గోవిందరెడ్డి

కాపు రామచంద్రారెడ్డి

కారణాల వల్ల మళ్లీ కాపుకే టికెట్ ఇస్తే ఎన్నికల్లో ఓటమి ఖాయమని వైసీపీ అధిష్టాన వర్గానికి నివేదికలు అందాయి. వివిధ సర్వేల్లో కూడా అక్కడ కాపు వ్యతిరేకంగా రావడం, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పట్ల సానుకూలంగా వచ్చినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును గట్టిగా ఎదుర్కొనేందుకు దీటైన అభ్యర్థిని బరిలో దింపాలని వైసీపీ ఉంది. అందులో ఏపిఐఐసి చైర్మన్ గోవిందరెడ్డిని బరిలో దింపాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చింది. అయితే అధికారికంగా ప్రకటించడంలో ఆచిమాసి అడుగు వేస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తాడేపల్లి కెళ్లి పార్టీ అధిష్టాన వర్గాన్ని కలిసినా టికెట్ ఇవ్వలేమన్న విషయాన్ని స్పష్టం చేశారు. చివరకు కళ్యాణదుర్గం టికెట్ అయినా ఇవ్వాలని ఎమ్మెల్యే కాపు అడిగినా అక్కడ వారికి ఇవ్వాలని నర్ణయించామని అక్కడ ఇవ్వలేము, పార్టీ కోసం పనిచేస్తే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని పార్టీ ముఖ్యులు సూచించినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం తట్టుకోలేక ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు కాపు ప్రకటించడాన్ని రాయదుర్గం వైసిపిలో గందరగోళము నెలకొంది. వైసీపీ రాష్ట్ర నేతలు చొరవ తీసుకొని కాపుతో చర్చ జరపాల్సిన

మిగతా 4 లో...

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసీపీకి రాజీనామా

- పది రోజుల ముందే చెప్పిన వార్త.- ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రాజకీయ భవిష్యత్తు ముగిసినట్టేనా?

రాయదుర్గం, జనవరి 01 ప్రభాతవార్త:

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నన్ను నమ్మించి గొంతుకోశారని, నాకు టికెట్ లేదని బయటికి పంపించినట్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి జగన్‌వెంటే నడిచానని ఆయనకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించానని, అయినా నమ్మక ద్రోహం చేసినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీని నమ్ముకొన్నందుకు నాకు మంచి మర్యాదే జరిగిందని ఆయన తీవ్ర అసంతృప్తికి లోనైయారు. సర్వే రిపోట్లన్ని మా వైపే ఉన్నా అధిష్టానం పట్టించుకోలేదని ఆవేదన చెందారు. ఈసారి అవకాశం ఇవ్వకుంటే రాయదుర్గంలో నేను, కళ్యాణదుర్గంలో నా భార్య భారతి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తామని ప్రకటించారు.

ప్రభుత్వ విప్ కాపు ఫైల్‌ఫోటో...

కాపు రాజీనామాతో దుర్గంలో అలజడి.... మెట్టు వర్గం సంబరాలు... టపాసులు పేల్చిన కార్యకర్తలు....

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసీపీకి రాజీనామా చేయడంతో రాయదుర్గంలో అలజడి నెలకొంది. ఒక్కసారిగా దుర్గం ప్రజలు హవాక్కయ్యారు. ఓ ప్రక్క మెట్టు గోవిందరెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఖాయం కావడంతో ఆయన అభిమానులు, వైసిపి కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

ముందే చెప్పిన వార్త.....

గతంలో వార్తదినపత్రికలో కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్‌పార్టీలో ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోజే కథనం ప్రచురితమైంది. ఈ రోజు ఆ కథనమే నిజం కాబోయింది. అనంతరం రానున్న రోజుల్లో రాయదుర్గం రాజకీయాలు ఎలా మరబోతున్నాయో ఆశక్తి కరంగా దుర్గం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ప్రారంభం

-జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, తదితరులు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 5 ప్రభాతవార్త

తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై వుండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రమీల, డిసిసిబి చైర్‌పర్సన్ లిఖిత, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిటిసి వీర్రాజు, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రమణ్యం, చేనేత జౌళిశాఖ ఎడి అప్పాజి, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై వుండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని 3,159 మంది లబ్దిదారులకు 4,89,84,106 రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో ఈబిసి నేస్తం కింద 201 మంది లబ్దిదారులకు 30.15 లక్షలు, జగనన్న అమ్మఒడి పథకం కింద 2,045 మంది లబ్దిదారులకు 2,91,51,106 రూపాయలు, జగనన్న చేదోడు కార్ య్రమం కింద 653 మంది లబ్దిదారులకు 65.30 లక్షలు, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్

చెక్కును అందచేస్తున్న దృశ్యం

మిగతా 4 లో...

బాలల సర్వతోముఖాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డా.జె.రాజేంద్రప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల పరిక్షణ కమీషన్ సభ్యులు డా.జె.రాజేంద్రప్రసాద్ , సమావేశంకు హాజరైన సంబంధిత అధికారులు, స్వచ్ఛద సేవా సంస్థల ప్రతినిధులు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి:

బాలల సర్వతోముఖాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డా.జె.రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం పుట్టపర్తి ఎంపిడిఓ కార్యాలయంలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి కార్యకర్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కమీషన్ సభ్యులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా సిడబ్ల్యూసి ఛైర్మన్ రామలక్ష్మి, సభ్యురాలు కామేశ్వరీ, జిల్లా ఐసిడిఎస్ ప్రొజెక్టుఅధికారి లక్ష్మికుమారి, డిప్యూటీ డిఇఓ రంగస్వామి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారి శివరంగప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి నిర్మలా జ్యోతి, డిసిపిఓ మహేష్, బాలల సంరక్షణ సమితి అధికారులు మురళీ, నాగలక్ష్మి, మల్లేష్ రెడ్డి, ఛైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ కృష్ణమాచారి, జిల్లా శిశు గృహ మేనేజర్ సునీత, ఎస్సీ, ఎస్టి, బిసి సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులు, వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, కెజిబివి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాల లోపు చిన్నారులకు, విద్యార్థులకు విద్య, వైద్య సదుపాయాలతో పాటు అధిక నిధులు మంజూరు చేసి అనేక ప్రభుత్వ పథకాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎంతో పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులకు అమ్మ ఒడి, జగనన్న, వసతిదీవెన, జగనన్న విద్యాదీవెన, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్, ఇంగ్లీష్ మీడియంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను గతంలో ఎన్నడూ లేని విధంగ ఆకర్పోరేట్ స్థాయిలో విద్యాసంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్‌తోపాటు ప్రభుత్వం యంత్రాంగం బాలల హక్కుల పరిక్షణకు సంపూర్ణ సహాయ సహకారాల అందించాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించి సమస్యలు లేని జిల్లాగా శ్రీసత్యసాయి జిల్లాను తీర్చిదిద్దాలన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన మేరకు బాలల హక్కుల ఓడంబడిక ప్రకారం బాలల హక్కులు అయిన జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణపొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు, సమిష్టి కృషితో పిల్లల హక్కులను పరిరక్షించాలన్నారు. ముఖ్యంగా బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం రెండు రకాల పిల్లల గురించి పిల్లల ఆదరణ, సంరక్షణను తెలియజేస్తోందని, అలాగే 2006 ప్రకారం బాల్యవివాహాల నిరోధకచట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన

మిగతా 4 లో...

ఆత్మకూరు మండలానికి నెలాఖరులోగా కృష్ణా, తుంగభద్ర జలాలు

- పిఎబిఆర్ నుంచి పైపులైను పనులు ప్రారంభమయ్యాయి - రాప్తాడు నియోజకవర్గానికి పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంది - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు పరిధిలోని ఆత్మకూరు మండలానికి ఈ నెలాఖరులోగా కృష్ణ, తుంగభద్ర జలాలు తెస్తామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముట్టాల, ఆత్మకూరు, పి.యాలేరు, పంపనూరు, తలుపూరు, మదిగుబ్బ, సనప గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. జల జీవన్ మిషన్ పథకంలోభాగంగా పంపనూరులో ఓ వర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల పరిధిలోని గ్రామాలు, కాలనీలకు తాగునీరు ఇచ్చేందుకు 95 కోట్లతో చేపట్టే పైపులైను పనులు ప్రారంభమయ్యాయి. పిఎబిఆర్ నుంచి పైపులైన్ పనులు జరుగుతున్నాయి. సంక్రాంతిలోపు అన్ని పైపులు వచ్చేశాయి. నెలాఖరు పైపులైను పనులు పూర్తవుతాయి. నెలాఖరులోగా ఆత్మకూరు మండలానికి తుంగభద్ర, కృష్ణా జలాలు ఇస్తాం. మాతాత తోపుదుర్తి రామచంద్రారెడ్డి బాగా చూసుకున్న ఆత్మకూరు మండలంలో గౌరవం నిలబట్టేందుకు మేము తాపత్రయ పడుతున్నాం. వైఎస్.జగన్‌కు ఇంటి పెద్దగా బాధ్యత ఉంటే.. చంద్రబాబు,

మిగతా 3 లో...

జేసీ క్షమాపణ చెప్పకపోతే ప్రతిదాడి తప్పదు..!

- జేసీ ప్రభాకర్‌రెడ్డిని అరెస్టు చేయాలని దళితుల ఆందోళన - ఉద్రిక్తతకు దారి తీసిన జేసీ ప్రభాకర్‌రెడ్డి తీరు

చుక్కలూరు వద్ద జేసీ సైన్యం అకృత్యానికి గురైన ఇసుక ట్రాక్టరు ,రాయలచెరువులో జేసీ అనుచరులు గాలితీసేయడంతో ఆగిపోయిన ఇసుక టిప్పరు, జేసీ ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను చుట్టుముట్టిన బాధితులు

తాడిపత్రి, జనవరి5, ప్రభాతవార్త:

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి తీరు శుక్రవారం ఉద్రిక్తతకు దారి తీసింది. తాడిపత్రి నుంచి పెద్దవడుగూరుకు రెండు వాహనాలలో తన అనుచరులతో వెళుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డికి చుక్కలూరు వద్ద ఇసుకతో వెళుతున్న ట్రాక్టరు కంటపడింది. వెంటనే తన వాహనాన్ని ఆపి తన అనుచరులతో ఆ ట్రాక్టరు టైర్లకు గాలి తీసివేయించాడు. అడ్డువెళ్లిన తనను రాండ్లతో దాడిచేసి కొట్టారని, అడ్డువచ్చిన తన భార్యను, కొడుకుపై కూడా దౌర్జన్యానికి దిగారంటూ సదరు ట్రాక్టరు యజమాని భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న దళిత నాయకులు భాస్కర్‌కు మద్దతుగా చుక్కలూరు లోని జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన కు దిగారు. జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణానికి అధికారుల అనుమతులతోనే ఇసుక తరలిస్తుంటే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇలా దౌర్జన్యానికి దిగాడని, అతను వచ్చి క్షమాపణ చెప్పేంత వరకు నిరసన విరమించేది లేదని వారు పోలీసులను చుట్టు ముట్టారు. గతంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి హయాంలో అతని అనుచరులు, అతని సోదరుడు ఇసుకను యథేశ్చగా తోలుకుంటే తప్పులేదు కాని మేము అనుమతులతో తోలుకున్నా తప్పేనా అంటూ వారు తీవ్రంగా విమర్శలకు దిగారు. 'వారి ఇంటిలోని మహిళలపై ఇలాగే దాడి చేస్తే ఊరుకుంటారా..! జేసీ ఇక్కడికే వచ్చి క్షమాపణ చెప్పేంత వరకు నిరసన కొనసాగిస్తామని, క్షమాపణ చెప్పకుంటే జేసీ వాహనంపై ఎదురుదాడి చేస్తామని, లేకుంటే తాము దళితులకే పుట్టలేదని దళిత సంఘం నాయకుడు గురుశంకర్ ఘాటుగా స్పందించారు. ఇసుక ట్రాక్టర్లను అడ్డుకోవడానికి జేసీకి ఉన్న అర్హతేం టని, అతనేమైనా డీఎస్పీ అనుకుంటున్నాడా అంటూ తీవ్రంగా విమర్శించారు. దళిత కుటుం బంపై దాడి చేసిన జేసీని, అతని అనుచరులను అరెస్టు చేయాలంటూ తాలూకా పోలీసు స్టేషన్ ఎదుట బాధితులు,

మిగతా 3 లో...

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీడియో కాన్ఫరెన్స్‌హాలు నందు ప్రత్యక్ష ప్రసారం వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు , లబ్ధిదారులకు మెగా చెక్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి, జనవరి 05, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం యొక్క ధ్యేయమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి అర్హులైఉండి సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే కార్యక్రమాన్ని పుట్టపర్తి విసి హాలు నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పుడా చైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి జిల్లాలోని లబ్ధిదారులు పాల్గొని వీక్షించారు. వివిధ సంక్షేమ పథకాల నుండి లబ్ధి పొందలేకపోయిన 2,617 మందికి రూ.4,15,50,570ల మెగా చెక్‌ను కలెక్టర్ లబ్ధిదారులకు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సంతృప్తికర స్థాయిలో అమలౌతున్నాయని, ఇందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. అర్హులై ఉండి

మిగతా 3 లో...

వడ్డే రాంపురం వండ్రప్ప మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కాలవ...

కణేకల్లు, జనవరి 05 ప్రభాతవార్త:

మృతుని బౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి కాలవ...

మండల పరిధిలోని గేనీగేర గ్రామానికి చెందిన గేనీగేర గోపాల్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే రాంపురం వండ్రప్ప గురువారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆ గ్రామానికి చేరుకుని వడ్డే రాంపురం వండ్రప్ప బౌతిక కాయానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వండ్రప్ప మృతి చాలా బాధాకరని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని, అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని మృతుని కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో గేనీగేర గుమ్మడి గోపాల్‌రెడ్డి, గుమ్మడి పురుషోత్తంరెడ్డి, గేనీగేర గోపాల్‌రెడ్డి ముఖ్యఅనుచరుడు హెచ్.వండ్రప్ప, మండల కనీన్వనర్ లాలేప్ప, క్లసన్టర్ ఇన్‌చార్జీ అనందరాజులు, కణేకల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు బయినేని బి.నవీన, జక్కలవడికి ఎంబి. హనుమంతప్ప, జక్కలవడికి రఘురెడ్డి, క్రాస్ అబ్దుల్, దాసరి నాగరాజు, వడ్డే చంద్ర, వడ్డే జయన్న, వడ్డే గోవిందు, గోగిలి రామాంజి తదితరులు ఉన్నారు.

25వ రోజుకు చేరిన అంగన్‌వాడీల ధర్నా

బ్రహ్మసముద్రం జనవరి 05 ప్రభాతవార్త,

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు గత 25 రోజులుగా అంగన్‌వాడీలు,అయాలు తమకు ఏన్నికల్లో ఇచ్చిన హామీమేరకు తము కోరిన న్యాయపరమైన కోరికలు నెరవేర్చాలని చేస్తున్న ధర్నాలో భాగంగా 25వ రోజు అంగన్‌వాడీలు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే సమ్మే విరమించే ప్రశక్తేలేదని అన్నారు

పద్మశాలియ క్యాలెండర్ ఆవిష్కరణ...

రాయదుర్గం, జనవరి 05 ప్రభాతవార్త:

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సేవా సంఘం సభ్యులు...

పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో 2024నూతన ఆంగ్ల సంవత్సర శ్రీ పద్మశాలియ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శ్రీ పద్మశాలి ఆ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు ఆర్వ శివప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ శ్రీ పద్మశాలి ఉపాద్యక్షురాలు జింక వసుంధర, రాయదుర్గం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 60సంవత్సరాలుగా రాయదుర్గంలో శ్రీ పద్మశాలి సంఘాలఉ రెండుగా ఉండేవని, నేడు ఈ ఆవిష్కరణ సందర్భంలో రెండు సంఘాలు ఒక్కటిగా ఉన్నాయని, భవిష్యత్తులో అందరు కూడా ఐఖ్యమత్యంతో సంఘం అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. జాతీయ శ్రీ పద్మశాలి సంఘం కార్యదర్శి పొరాళ్ల రాజు, రాయలసీమ పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి పొరాళ్ల ధనార్జున, రాయలసీమ శ్రీ పద్మశాలి సంఘం కార్యదర్శి మహేసుల రామస్వామి, కౌన్సిలర్ పొరాళ్ల పురుషోత్తం, ట్రెజరర్ పరాధ శీన, శ్రీపద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చెంచుల నాగప్ప, ఉపాద్యక్షులు శ్రీ సోమ పాండు, శ్రీ వెంకటేశ్వర, శ్రీ పబ్బతి హనుమంతప్ప, ధర్మకర్త పలువురు ముకుంద, ట్రెజరర్ చంచుల రమణ, యూత్ కమిటి అధ్యక్షులు బీమనపల్లి మహేష్, కార్యదర్శి వగ్గా రాము, మహిళా మండలి సభ్యులు, పత్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతలుతో భారీ ఊరేగింపు...

కణేకల్లు, జనవరి 05 ప్రభాతవార్త:

శ్రీరాముని అక్షింతలను ఊరేగిస్తున్న దృశ్యం...

శ్రీ అయోధ్య శ్రీరాముని అక్షింతలు కణేకలుకు చేరడంతో విశ్వహిందూ పరిషత్ మరియు ప్రజల ఆధ్వర్యంలో శ్రీరాముని విగ్రహాన్ని ఊరేగిస్తూ అయోధ్య రాముని అక్షింతలు ప్రతి ఇంటికి చేర్చారు. ప్రజలంతా తెల్లని దుస్తులు ధరించి కాషాయం కండువా ధరించి పట్టణ ప్రదాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహిస్తూ జై శ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేలూరు మరియప్ప, బ్యాంకు కృష్ణారెడ్డి, మంజునాథ, శ్రీనివాసులు, మీసాల రవి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎం.కేశవులు ఎంపిక....

కణేకల్లు, జనవరి 05 ప్రభాతవార్త:



కేశవులను సన్మానిస్తున్న నాయి బ్రాహ్మణులు...

మండలంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాల గురుస్వామి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం సహాయ కార్యదర్శి కలేకుర్తి గ్రామానికి చెందిన ఎం.కేశవులను నియమిస్తూ నియామక పత్రంను శుక్రవారం కణేకల్లులో అందించారు. స్థానిక శని మహాత్మ దేవాలయం ప్రాంగణంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తగరకుంట మనోహర్ చేతుల మీదుగా కేశవులకు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేశవులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సమస్యల పటన్ల వెంటనే స్పందిస్తానని, నాయి బ్రాహ్మణులకు సేవలు చేయడమే ధ్యయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. వీరి సంక్షేమమే పరమావధిగా బావిస్తానని ఆయన తెలిపారు. తనపై నమ్మకం, విశ్వాసంతో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఉప్పుటూరు బాల గురుస్వామి, ఉపాద్యక్షులు కణేకల్లు ఎం. శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తగరకుంట మనోహర్, జిల్లా గౌరవ సలహాదారులు ఎం.కన్నారావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నాయకులు ఎం. రంగప్ప, కలేకుర్తి గోవిందప్ప, ఎం. ఎర్రిస్వామి, ఎం. గోవిందు, ఎం. రామాంజినేయులు, ఎం. నాగేంద్ర, బి. మోహన్, ఎం. శాంతమూర్తి, బి.శేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి...ఏపీఓ

డి.హిరేహాళ్ జనవరి 5 ప్రభాతవార్త

ఉపాధి పథకం మేట్లకు మసూచనలిస్తున్న ఏపీఓ రామకృష్ణ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో నాణ్యత పాటించాలని ఉపాధి హామీ పథకం మేట్లకు ఉపాధి పథకం ఏపీఓ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈసీ రవికుమార్, టిఏ శ్రీనివాసులు, క్షేత్ర స్థాయి సహాయ కులతో కలసి మహిళా మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులకు వచ్చిన కూలీలకు రోజు కూలీ రూ.275లు అందేలా వారికి ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. విధిగా ఉపాధి పనులకు హాజరైన కూలీల మస్టర్‌రోల్(హాజరుపట్టిక) వేయడంలో తప్పకుండ జాగ్రత్తలు పాటించాలన్న అంశాలతో పాటు ఉపాధి పథకం విధులు, విధానాలు మేట్లకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టిఏలు నరసన్న, కపూటర్ ఆపరేటర్ రామాంజనేయులు, క్షేత్రస్థాయి సహాయకులు సిద్దేష్‌నాయక్, మల్లికార్జున, గంగాధర, గుండ మల్లికార్జున, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రంలో పాల్గొన్న ఉపాధి హామీ మేట్లు

తండాకు చేరిన శ్రీరాముడి అక్షింతలు

డి.హిరేహాళ్ జనవరి 5 ప్రభాతవార్త

శ్రీరాముడి అక్షింతలు పంచుతున్న యువకులు

అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముడి అక్షింతలు శుక్రవారరం డి.హిరేహాళ్ మండలం హెచ్.ఎన్.తండా గ్రామానికి చేరాయి. వీటిని అందుకున్న ఆంతడ యువకులు అక్షింతలకు గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముడి నామజపంచేసి ఇంటింటికి అక్షింతలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బంజార యువకులు వెంకటేష్‌నాయక్, అర్జున్‌నాయక్, రామల్లినాయక్, రాకేష్, శీను, పవన్, అనిల్‌నాయక్ మరో ముగ్గురు అక్షింతలు పంచి కరపత్రాలు అందించి అక్షింతలు ఎలా పంచాలో తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

శెట్టూరు, జనవరి 5 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మండల విద్యాధికారి శ్రీదర్

మండలంలోని చిన్నంపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్‌డిటి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అనే కార్యక్రమం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యల్ని ఎలా ఎదురో ్కవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మంచి, చెడు స్పర్శలు) అనే విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీధర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధ విచ్చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీదర్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమమని తెలియజేశారు. బాల్య వివాహాల చట్టం 2006 ప్రకారం బాల్య వ ఇవాహం చేసుకున్నా, నిర్వహించినా, సహకరించినా, హాజరైన ప్రతి ఒక్కరూ విక్షార్హులని తెలియజేశారు. ఇలాంటివి ఎవరైనా నిర్వహిస్తూ ఉంటే వెంటనే 1098, 100, 112లకు సమాచారం అందించాలన్నారు. ఆర్‌డిటి లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో బాలల పట్ల వివక్ష తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను, వారికున్న హక్కులను (జీవించే హక్కు, ర క్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కు) కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గాందేయ వాది స్వర్గీయ అనంత వెంకటరెడ్డి సేవలు అమోఘం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త

మాట్లాడుతున్న చల్లా రాజశేఖర్‌చౌదరి

అనంతపురం పార్లమెంట్ సభ్యులుగా ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా విశేషమైన సేవలు అందించడం మన అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి తండ్రి అంతే కాకుండా దేశంలో రాజస్థాన్‌లోని జై సల్మేర్, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకి ఎడారి నివారణకు పథకంను ప్రధాని పివి ఉన్నప్పుడు ఈ పథకం సృష్టి వెంకటరెడ్డి అని ఆయన వర్ధంతి సందర్భంగా ఈ రోజు చల్లా కాంప్లెక్స్‌లో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్, జర్నలిస్ట్ లింగప్రసాద్, కౌన్సిలర్ సుధీర్, బోరంపల్లి నారాయణరెడ్డి, ఓబుళరాజు, రోజ్లీ రాజేష్, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా క ఆర్యదర్శి సెలిన చౌదరి, కరణం మల్లికార్జునబాబు, తప్పల్ బాబా, గుప్తా, జోసెఫ్ కిశోర్ తదితరులు నివాళులు అర్పించారు. జిల్లాలో మాజీ మంత్రులు పివి.చౌదరి, దివాకర్‌రెడ్డి, లక్ష్మిదేవిలతో స్వాతంత్ర్య సమరయోధులు ఐ.ఓబయ్య భంగి పాల్గొన్నారు.

బైజూస్‌తో చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాన్ని రద్దు చేయమంటే కేసుల

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బై జ్యూస్ కార్యాలయం ముందు ఆదోళన కార్యక్రమాలకు పిలుపునిస్తే విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం చాలా దుర్మార్గం అనిఅన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరాయుడు తాలూకా ఉపాధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా ట్యాబులను పంపిణీ చేయడానికి 3500 కోట్ల రూపాయలు బై జూస్ సంస్థకి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ముందుకొచ్చిందని ప్రశ్నించారు. కావున వెంటనే దానిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సాదుశెట్టి సంఘం అధ్యక్షులుగా మంగేష్

హిందూపురం, జనవరి 5 ప్రభాతవార్త

మంగేష్

హిందూపురం సాదుశెట్టి సంఘం అధ్యక్షులుగా మంగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక రైల్వేరోడ్డులోని ఆ కుల సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో హాజరైన పలువురు ఏకగ్రీవంగా ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ సురేంద్ర, బాలాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు అంబికా లక్ష్మినారాయణ, కొల్లకుంట అంజనప్ప, రమేష్‌కుమార్, తదితరులు పూలమాలలతో మంగేష్‌ను ఘనంగా సన్మానించారు.

మంగేష్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

రూ.25 వేలు ఆర్థికసాయం

హిందూపురం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త



సహాయం అందచేస్తున్న ఆదినారాయణ

పరిగి మండలం పైడేటిలో పేద బ్రాహ్మ ణ కుటుంబానికి చెందిన సుధాకర్‌కు 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందచేశారు. కొన్ని రోజుల క్రితం సుధాకర్ తండ్రి మృతి చెందగా దానికి సంబంధించిన కార్యక్రమాల నిర్వహన కోసం ఈ సహాయాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు అనిల్‌కుమార్, మురళిదేశాయ్, నాగేశ్వరరావు, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో నెలకు పెన్షన్ రూ.4.20 కోట్లు

హిందూపురం, జనవరి 5 ప్రభాతవార్త

పెన్షన్ నమూనా చెక్ ప్రదర్శన

హిందూపురం పురపాలక సంఘంలో ప్రతి నెలా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులకు పెన్షన్ల ద్వారా ప్రతి నెలా 4.20కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక వారోత్సవాలు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిఎం జగనన్న ప్రతి ఒక్కరికి 3 వేల రూపాయల పెన్షన్ అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, కమీషనర్ ప్రమోద్‌కుమార్, వైసిపి పట్టణ కన్వీనర్ సిపిసి సాదిక్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

తూముకుంటలో గడపగడపకు మన ప్రభుత్వం

హిందూపురం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త

పథకాల కరపత్రాలను అందచేస్తున్న దృశ్యం

మండలంలోని తూముకుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణు హాజరై ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరే ప్రభుత్వం చేపట్టలేదని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రాము, జెసిఎస్ కన్వీనర్ గిరి, సర్పంచు, నాయకులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన ఉధృతం

- ఒన్‌టౌన్ స్టేషన్ ఎదుట ధర్నా

హిందూపురం, జనవరి 5 ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన ఉధృతం చేశారు. పట్టణంలోని ప్రధాన సర్కిల్‌లో రహదారుల్లో చెత్తను తీసుకొచ్చి రోడ్డులో పడవేసి కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్నారు. దీనిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు కొందరు సిబ్బందితో పనులు చేపట్టగా ఆందోళన చేస్తున్న వారు అడ్డుకున్నారు. ఈ సమయంలో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఒన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని విధులకు ఆటంకం కలిగిస్తున్నారని కొందరిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆ వెంటనే కార్మికులందరూ ర్యాలీగా స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. దీంతో పరస్పర అంగీకారంతో వారిని విడుదల చేశారు. తదుపరి కొన్ని చోట్ల చెత్తను ఎత్తివేసి పనులు ప్రారంభించారు.

స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన....

కణేకల్లు, జనవరి 05 ప్రభాతవార్త:

మాత్రలను పంపిణీ చేస్తున్న వైద్యులు..

మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం వివిధ జబ్బుల గురించి, నయం ఎలాచేసుకోవాలో ప్రజలకు అవగాహన చేశారు. అనంతరం సర్పంచ్ వన్నూరమ్మ చేతుల మీదుగా తెల్లమచ్చలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హనుమంతరెడ్డి, డాక్టర్లు డిపిఎం నీలకంఠ, ఎంపిహెచ్‌ఈఓ తిరుపాల్‌నాయక్, సిహెచ్‌ఓ కీర్తి, ఎంపిహెచ్‌ఏ మురళీకృష్ణ, ఎంపిహెచ్‌ఏ రమాదేవి, వన్నూరక్క, ఆశావర్కర్లు వరలక్ష్మి, లాలెమ్మ, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తజన సందోహం నడుమ శ్రీసీతారాముల బ్రహ్మరథోత్సవం

లేపాక్షి, జనవరి 5 ప్రభాతవార్త

శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను అలంకరించిన దృశ్యం

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కంచిన ముద్రం గ్రామంలో వెలసిన గోందావళి సద్గురు బ్రహ్మచైతన్య స్వాముల వారి 110వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీసీతారాముల బ్రహ్మరథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం బ్రహ్మ చైతన్యస్వామి విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఉదయం సద్గురు మందిరంలో ఏకాదశవార రుద్రాభిషేకము, గోమాతపూజ, సహస్రనామ పూజ, తారకమంత్ర జపము, నవగ్రహజపము, సూర్యప్రార్థన, అఖండ రామభజన (నామసంకీర్తన) శ్రీసుందరాకాండ పారాయణం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహామంగళ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో పురోహిత బృందం బ్రహ్మ చైతన్య స్వామికి వివిధ పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను సద్గురు మందిరం నుండి ఉపవాసదీక్షతో భక్తులు ఊరేగింపుగా బ్రహ్మ రథోత్సవం నిర్వహించారు. రామనామస్మరణతో రథం లాగుతూ వెళ్లారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో టిడిపి నేత నాగరాజు, హిందూపురం మున్సిపల్‌మాజీచైర్మన్ రావిళ్ల లక్ష్మి, మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, నాగలింగారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, మారుతిప్రసాద్, శ్రీరామరెడ్డి, సదాశివరెడ్డి, వైకాపా నాయకులు గోపాల్, ఆనంద్‌లతో కంచిసముద్రం, మద్దిపి, జయన్నపల్లి, మామిడిమాకులపల్లి, బసన్నపల్లి గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

విద్యార్థి ఆత్మహత్య

చిలమత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త

చెందిన నవీన్‌కుమార్

మండలంలోని కొడికొండ పంచాయతీలోని వలవాయిపల్లి గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ (20) అనే యువకుడు గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. వలవాయిపల్లి గ్రామానికి చెందిన వెంకటరాజు కుమారుడైన నవీన్‌కుమార్ హిందూపురం సప్తగిరి కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఈ మధ్య ఇంటి వద్దనే చదువుకుంటూ ఐదవ సెమిస్టర్ పరీక్షలు వ్రాశాడు. అయితే పరీక్షలు సరిగా వ్రాయలేదని బాధపడుతుండేవాడన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అవుతానని బాధపడేవాడని దీంతో మనస్థాపంతో ఇంటిలో సీలింగ్‌కు వున్న ఇనుప రింగుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. నవీన్‌కుమార్ తండ్రి వెంకటరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

కోడూరులో వికసిత్‌భారత్ యాత్ర

చిలమత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త

కార్యక్రమానికి హాజరైన దృశ్యం

మండలంలోని కోడూరు గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బి.హరి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకట్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల దేవర ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం

లేపాక్షి, జనవరి 5 ప్రభాతవార్త

విరాళం అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని విజయనగర రాజుల కాలంలో నిర్మించిన తిరుమల దేవర ఆలయం అభివృద్ధికి ధర్మస్థల గ్రామ అభివృద్ధి యోజన సంస్థ ప్రతినిధులు లక్ష రూపాయల విరాళాన్ని అందచేశారు. తిరుమల దేవర ఆలయాన్ని వారు కొన్ని రోజుల క్రితం సందర్శించారు. ఆ సమయంలోనే ఆలయం అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా ధర్మస్థల గ్రామ అభివృద్ధి యోజన డైరెక్టర్ ప్రశాంత్, ప్రాజెక్ట్ అధికారి నాగరాజ్‌నాయక్‌లు లక్ష రూపాయల విరాళాన్ని ఆలయం కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ధర్మస్థల గ్రామ అభివృద్ధి యోజన సంస్థ ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే పలు ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తిరుమల దేవర ఆలయం అభివృద్ధికి విరాళం అందచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, అంజినప్ప, ఆదిమూర్తి, కీర్తన, పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన పాలిటెక్నిక్ సాంకేతికశాఖ కమీషనర్

లేపాక్షి, జనవరి 5 ప్రభాతవార్త

నాగరాణిను సత్కరిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి దేవాలయాన్ని శుక్రవారం పాలిటెక్నిక్ సాంకేతిక శాఖ కమీషనర్ నాగరాణి వారి కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయా

మీ పిల్లల్లో టాలెంట్ ఉందా..? వెంటనే వీడియో తీసి పోస్టు చేయండి

- జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త క్యాక్రమాలు అందించడంలో ముందుడే జీ తెలుగు ప్రతిభావంతులు ప్రోత్సహించడంలో నూతన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌లో మీ ముందుకు వస్తోంది. ఈ సారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. 3 నుంచి 13 సంవత సఱల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతి భను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్‌తోపాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశం. ప్రపంచ వ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోంది. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్‌తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్‌పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయా ల్సిందేంట ంటే.. పిల్లల్లోని టాలెంట్‌ను ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను డ్రామాజూనియర్స్7 ఆడిషన్.జీ5.డేచాలో పోస్ట్ చేయాలి. లేదా 9100054301 డ్రామా జూనియర్స్ సీజన్ 7 అట్ ది రేటా ఫ్ జి.మెయిల్.కాం డాలర్ 5 కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణలోకి తీసుకోబడవని గమనించాలి.

పన్నులు తగ్గించాం అంటున్నారు మరి డిమాండ్ నోటీసులు ఎక్కడిచ్చారు

- గ్రామపంచాయతీ గెజిట్ అయ్యింటే ఎన్నికలెందుకు జరుపలేదు

- విలేఖరుల సమావేశంలో టిడిపి రైతు విభాగం నేత ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి

పామిడి, జనవరి 05 ప్రభాతవార్త

పామిడిని నగరపంచాయతీ నుండి గ్రామపంచాయతీగా మార్పు చేశాం పన్నులు తగ్గించామని చెబుతున్న అధికారయంత్రాంగం వైసీపీ నాయకులారా అప్పుడు పన్నుల వివరాలను తెలియజేస్తూ ఇప్పుడు పన్నులు ఎంతమేర తగ్గించారో వివరిస్తూ ప్రజలకు డిమాండ్ నోటీసులు ఎందుకివ్వలేదో చెప్పాలని టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్.లక్ష్మినారా యణరెడ్డి ప్రశ్నించారు. వైసీపీ నాయకులు టిడిపి వారిపై విమర్శలు మానుకుని అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించాలని శుక్రవారం తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి హితవు పలికారు. ఇంటి పన్నులు తగ్గించామని చెబుతున్న అధికారులు మరి కొలాయి పన్నులు యథావిధంగా ఎంతుకు వసూలు చేస్తున్నారో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. పామిడి నగరపంచాయతీ ఎప్పుడు అయ్యింది అప్పుడు ఇంటి, కొలాయి పన్నులు ఎంతమేర ఉన్నాయి.. గ్రామపంచాయతీగా ఎప్పుడు రూపాంతరం దిద్దుకుంది అప్పటికి ఇప్పటికి పన్నులను ఎంతమేర తగ్గించారు.. ఇప్పటివరకూ చెల్లించని పన్నులను మాఫీ చేసి ప్రస్తుత కాలం నుండి పన్నులను వసూలు చేస్తారా.. లేక పెండింగ్‌లో ఉన్న టువంటి పన్నులతో సహా ఇప్పటి పన్నులను వసూలు చేస్తారా.. అన్నది ప్రజలకు తెలియజేయాల్సిన కనీస బాధ్యత అధికారులపై ఉందన్నారు. పామిడి నగర పంచాయతీని గ్రామపం చాయతీగా మార్చిన ప్రభుత్వం ఇప్పటివరకూ ఎన్నికలు ఎందుకు జరుపలేదో చెప్పా లని డిమాండ్ చేశారు. తెలుగుదేశంపార్టీ ఎళ్ళవేళలా అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందన్నారు. గతంలో పామిడికి మంజూరైన ప్రభుత్వాసుపత్రి కొందరు కమీషన్లను డిమాండ్ చేయటం ద్వారానే వెనక్కు వెళ్ళిందని విమర్శిస్తున్న వారికి అసలు ప్రభు త్వాసుపత్రి ఎప్పుడు మంజూరైంది.. అందుకు టెండర్లు పిలిచారా.. డిపిఆర్ అయ్యిందా.. కాంట్రాక్టు దక్కిం చుకున్న అప్పుడి సంబందిత కాంట్రాక్టర్ ఎంతమేర ఎక్సస్‌తో టెండరును దక్కించుకున్నారు.. పనులు ఎందుకు చేయలేదో అన్నది ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎల్లప్పను అడిగి తెలుసుకోవాలని చవకబారు విమర్శులు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి హెచ్చరించారు. విలేఖరుల సమావేశంలో నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, నాయకులు కరూరు శివశంకర్, కుమార్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి

వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అనంత వెంకటరెడ్డి

రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,జనవరి 05 ప్రభాతవార్త

దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అనంత వెంకటరెడ్డి అని అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, వార్డు సభ్యులు తెలిపారు. శుక్రవారం అనంత వెంకటరెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,వార్డు సభ్యులు,నాయ కులతో కలసి రోటరీపురంలో గల ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘన నివాళిర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పడుతున్న బాధలు,కరువు పారదోల డానికి సంకల్పంతో ముందుకు సాగి వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచారన్నారు.జిల్లాకు సాగు,తాగునీటితో పాటు కృష్ణా జలాలు తీసుకరావడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. ఆయన సేవలకు గుర్తుగానే డాక్టర్ వైఎస్ఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి అవగానే హంద్రీనీవాకు అనంత వెంకటరెడ్డి హంద్రానీవా సుజల స్రవంతి పథకంగా పేరుపెట్ట డం జరిగింద న్నారు. జిల్లా ప్రజలందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కా రానికి ఎంతో కృషి చేశారన్నారు. కావున ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామ న్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట వార్డు సభ్యులు, వైకాపా నాయకులు నారాయణ రెడ్డి, సుధాకర్, నాగరాజు, అక్కుల ప్ప,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అనంత వెంకటరెడ్డికి నివాల రిప్పస్తున్న రుద్రంపేట గ్రామ సర్పంచ్

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అధికారులు.నాయకులు.

అనంతపురం రూరల్,జనవరి 05 ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అడిషన్‌ల్ డిఎంహెచ్ఓ దయాకర్,ఎంపిటిసి రామ్ములమ్మ,ఎంపిడిఓ వై.పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శులు హిదయతుల్లా,సర్దార్‌వలి,నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామంలోని సచివాలయంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష 2 క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమాని అడిషనల్ డిఎంహెచ్ఓ దయాకర్, ఎంపిటిసి రామ్ములమ్మ, వై.పుల్లయ్య,కార్యదర్శులు హిదయతుల్లా ,సర్దార్‌వలి,నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి పరివేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేసి ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టీ జగనన్న ఆరోగ్య సురక్ష మొదటీ విడతలో అనేక మందికి వైద్యసేవలు అందించి వారి అందరికి మందులు అందించడం జరిగిందన్నారు.మళ్లీ ఇప్పుడు రెండొవ విడతను ప్రారంభించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని ఈ అవకశాని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మనోజ్, సచివాలయ కన్వీనర్లు, డాక్టర్లు,సచివాలయ ఉద్యోగులు, ఆశావర్కర్లు,ఏఎన్ఎంలు, వలంటర్లీ, పంచాయితీ సిబ్బంది,కార్మికులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష 2లో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపిడిఓ వై.పుల్లయ్య.

మాటతప్పని మడమతిప్పని నేత సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి - రాచానపల్లి మాజీ ఎంపిటిసి గువ్వల రమణారెడ్డి

అనంతపురం రూరల్,

జనవరి 05 ప్రభాతవార్త:

మాటతప్పని మడమతిప్పని నేత దేశంలో ఎవరైనా ఉంరంటే అది ఏపి సిఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డినేన్నాని రాచానపల్లి మాజీ ఎంపిటిసి గువ్వల రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన సమ యంలో అవ్వతాతలకు, అక్కచెల్లెమ్ములకు, వికలా గులకు ఏడాదికి రూ.250 చోపున పెంచుతూ రూ.3వేలు అందిస్తాన్నాని చెప్పడం జరిగిందని చెప్పిన మాట ప్రకారం ఈ ఏడాది పెన్షన్లను రూ.3 వేలకు పెంచి మాటతప్పని మడమతిప్పని సిఎంగా జగన్ మోహన్‌రెడ్డి నిశారన్నారు. పెంచిన నూతన పెన్షన్లను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదే శాల మేరకు అనంత రూరల్ మండలంలో పండుగలా నూతనంగా పెంచిన పెన్ష న్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భా గంగా శుక్రవారం రాచానపల్లి పంచాయితీలో నూతనంగా పెంచిన రూ.3 వేల పెన్షన్ల అమౌంట్‌ను పెన్షన్‌దారులకు వలంటర్లీలతో కలసి పంపిణీ చేశామన్నారు.

అనంత వెంకటరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజి తరువాయి... పలుకారణాలతో సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారికి ప్రభుత్వం ద్వాఆర లబ్ధి చేకూరడం సంతోషంగా ఉందన్నారు. అందులో ఈబిసి నేస్తం క్రింద 153 మందికి రూ.22.09 లక్షలు, జగనన్న అమ్మ ఒడి పథకం క్రింది 1683 మందికి రూ.2కోట్ల 39 లక్షలు, జగనన్న చేదోడు క్రింద 460 మందికి రూ.46 లక్షలు, వైఎస్ఆర్ కల్యాణ్మస్తు/షాదీ తోఫా క్రింద 90 మందికి రూ.64.7 లక్షలు, వైఎస్ఆర్ కాపునేస్తం క్రింద 38 మందికి రూ.5.70 లక్షలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం క్రింద 127 మందికి రూ.3.04 లక్షలు, వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం క్రింద 66 మందికి రూ.9.05 లక్షలు, మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు లబ్ధిఅందని వారికి లబ్ధి చేకూర్చడంలో భాగంగా నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు క్రింద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి లబ్ధి చేకూర్చినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ పథకాలు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జేసీ క్షమాపణ చెప్పకపోతే ప్రతిదాడి తప్పదు..!

మొదటిపేజి తరువాయి... వారి మద్దతుదారులు మరోసారి నిరసనకు దిగారు. అనంతరం బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇదిలా ఉండగా రాయలచెరువులో ఓ ఇసుక టిప్పరు, చందన రోడ్డులో మరో ఇసుక టిప్పరు ట్రైర్లకు గాలి తీసివేసి తన ప్రతాపాన్ని ప్రదర్శించాడు. తమ వాహనాలకు ఉన్న అనుమతుల పత్రాలను చూపుతున్నా దౌర్జన్యానికి దిగారని డోన్‌కు, గుంతకల్లుకు వెళుతున్న సదరు టిప్పరు డ్రైవర్లు పోలీసుల ఎదుట వాపోయారు. మాజీ ఎమ్మెల్యే హోదా ఉన్న నాయకుడు ఇలా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రతాపం చూపడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ వరుస సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆత్మకూరు మండలానికి నెలాఖరులోగా కృష్ణా, తుంగభద్ర జలాలు

మొదటిపేజి తరువాయి... పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. నాలుగున్నరేళ్లు ఎక్కడికి పోయారో తెలీదు అని ఎమ్మెల్యే వెల్లడించారు. పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొస్తే నియోజకవర్గం అంతా భూ గర్భజలాలు పెరుగాతాయనే ఉద్దేశ్యంతో ఉద్యమం ప్రారంభించింది నేనే. 2008లో 10వేల మందితో పేరూరులో బహిరంగ సభ ఏర్పాటు చేశాం. 2009లో దివంగత నేత వైఎస్ఆర్ రాప్తాడుకు వచ్చిన సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. పేరూరు డ్యాంకు నీళ్లిస్తామని ప్రకటించారు. జీడిపల్లి నుంచి కంబదూరు మండలం ఐపార్శపల్లి, చె న్నంపల్లి మీదుగా పేరూరు డ్యాంకు నీళ్లు ఇచ్చేలా నివేదిక కూడా అధికారులు తయారు చేశారు. వైఎస్ అకాల మరణంతో అది మరుగున పడిపోయింది. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పరిటాల సునీతకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. రొద్దం మ ండలం తురకలాపట్నం వరకు హంద్రీనీవా నీళ్లు పోతాయి. అక్కడ గేట్లు ఎత్తితే నేరుగా పెన్నానది మీదుగా పేరూరు డ్యాంకు నీళ్లు వస్తాయంటే కనీసం పట్టించుకోలేదు. జనాలు ఓట్లు వేసివేసి పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి ఈ రోజు 2వేల ఎకరాలకు చేరుకుంది. రాప్తాడు నియోజకవర్గాన్ని పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంది. ఇప్పటికే ధర్మవరం టికెట్ కావాలని ధర్నా చేస్తున్నారు. 2026 నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మళ్లీ పెనుకొండకు వెళ్లిపోతారు. రెండుసార్లు నేను ఓడిపోయినా నియోజకవర్గం విడిచి పారిపోలేదు. కష్టంలోనూ సుఖంలోనూ మీతోటే మీకు తోడుగానే ఉన్నా. అప్పటి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశ్శాం. తోపుదుర్తి వాసిని, ఈ మండలానికి ముద్దుబిడ్డను, చంద్రబాబు మాట్లాడినట్లు ఈ మండలానికి నేను తోపును కాదు సేవకుడిని ఆయన వివరించారు.

నేను పరిటాల కుటుంబానికి ఐదు పబ్బు లతోపాటు ఉమ్మడి జిల్లాతోపాటు బెంగుళూరులోనూ వందలాది ఎకరాల భూములు ఉన్నాయి. ఆత్మకూరు మండలానికి పరిటాల సునిత ఎ న్ని ఇ ళ్లు తెచ్చిందో.. తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఎన్ని ఇళ్లు తె చ్చాడో చర్చించేందకు రావాలని సవాల్ విసురుతున్నా. ఆమె పదేళ్లపాటు మంత్రి ఎమ్మెల్యేగా పని చేసినా కనీసం 200 ఇళ్లు కూడా తీసుకురాలేదు. తెచ్చిన వాటికి బిల్లులు రాలేదు. నేను ఎమ్మెల్యే అయితన తర్వాత 2400 ఇళ్లు మ ంజూరు చేయించాం. మరో 1500 ఇళ్లు కొత్తగా మ ంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అడిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తాం. మైకులు పట్టుకుంటే చాలు పరిటాల రవి అట్ల చేసినాడు ఇట్ల చేసినాడు అని మాట్లాడతారు. ఆయన చేసిందేమీ లేదు. రక్తం పారించాడు. వాల్ల హయాంలో దుర్మార్గాలు, దోపిడీలు, హత్యలు, దౌర్జన్యాలు జరిగాయి. మన హయాంలో ఎక్కడైనా రక్తం చుక్క పడిందా..? 40 సంవత్సరాలు ఎండిపోయిన పేరూరు డ్యాంకు ముఖ్యమంత్రి సహకారంతో నీళ్లు తీసుకొచ్చాం. పిఏబిఆర్ కుడికాలువ, హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లిచ్చాం. రైతులకు 6 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా బోర్లు వేశాం. పాడి రైతుల కోసం అమ్మ డెయిరీని ఏర్పాటు చేశాం. కోవిడ్ సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డాం. మీ బిడ్డగా బాధ్యత నిర్వహించాం. రూరల్ మండలంలోని వివిధ గ్రామాలకు అతిత్వరలోనే పిఏబిఆర్ నీటిని ఇవ్వబోతున్నాం. ముఖ్యమంత్రి ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గానికి 17 వేల ఇళ్లను తీసుకొచ్చా ం. మరో 10వేల ఇళ్లు మంజూరు కాబోతున్నాయి అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చెప్పారు.

ఇచ్చిన హామీని నెరవేర్తాం.. పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నాం

- నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్చాం పన్నులు తగ్గించాం

- బూటకపు మాటలతో మభ్యపెట్టేందుకు వస్తున్న చంద్రబాబు, పవన్‌కళ్యాన్‌ను నమ్మవద్దు

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, జనవరి 05 ప్రభాతవార్త

పామిడి నగపంచాయతీని గ్రామపంచాయతీగా మారుస్తూ పన్నులను తగ్గిస్తామని గత ఎన్నికల్లో ఇచ్చన హామీని నెరవేర్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీగా మారిన పామిడి పట్టణంలో పన్నులు తగ్గింపును ప్రజలకు తెలియజేయాన్న ఉద్దేశ్యంతో ప్రత్యేక అధికారి ఎంపిడిఓ ప్రభాకర్, కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆరణలో గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎమె ల్యేలుగా పని చేసిన వారు పామిడి అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని, ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో నగరపంచాయతీలో పన్నులు అధికంగా ఉన్నాయని కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మేమంతా పన్నులు చెల్లించలేక ఇబ్బం దులకు గురవుతున్నామని అందువల్ల పన్నులు తగ్గించి మాకు న్యాయం చేయాలని ప్రజలు విన్నవించగా వైసీపీ అధికారాన్ని చేపట్టి తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువా త పామిడిని గ్రామపంచాయతీగా మార్చివేసి పన్నులను తగ్గిస్తామని హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీ మేరకు నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్చి నగరపంచాయతీలో రూ.1.50 కోట్లు ఉన్నటువంటి ఇంటి పన్నులు గ్రామపంచాయతీలో రూ.40 లక్షలకు తగ్గించామని, రూ.కోట్ల నిధులతో రోడ్డు డ్రైనేజీల నిర్మాణం చేపట్టామని మరో రూ.5 కోట్లతో పిబ్రవరి నెలాఖరులోగా పట్టణ రూపురేఖలను మార్చబో తున్నామని తెలియజేశారు. పెన్నానది నీటి ప్రవాహానికి ధ్వంసమైన పామిడి- కల్లూరు పెన్నానది కాజ్‌వేను నిర్మించామని, తుప్పుపట్టి ప్రమాదాలకు నిలయంగా తయారైన ఇనుప విధ్యుత్ స్తంభాలను బార్చివేసి సిమెంట్ స్తంబాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే మహిళలకు పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించి బిసిసి రోడ్డు మొత్తం ప్లడ్‌లైట్లను ఏర్పాటు చేసి ఉపాదిహామి పథకాలన్ని వర్తింపజేసి ఉపాది పనులను కల్పిస్తామని ఆయన వెల్లడించారు.

రాజకీయ సభలా మారిన పామిడి గ్రామసభ

గ్రామపంచాయతీగా మారిన అనంతరం పట్టణంలో పన్నులు తగ్గింపును ప్రజలకు తెలియజేయాన్న ఉద్దేశ్యంతో గ్రామపంచాయతీ కార్యాలయం ఆరణలో గ్రామసభ రాజకీయ సభలా మారిపోవటం గమనార్హం. సభకు హాజరైన గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాన్‌పై విమర్శలను గుప్పిస్తూ వారంతా బూటకపు మాటలతో మభ్యపెట్టేందుకు వస్తున్నారని వారిని నమ్మి మోసపోవద్దు అని జగన్మో హన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా నన్ను (వై.వెంకట్రామిరెడ్డి) గుంతకల్లు ఎమ్మెలే య మరోసారి గెలిపించాలని ప్రజలను చేతులెత్తించి కోర టమే అందుకు నిదర్శనం. నేనైతే గంటల తరబడి ఒకేచోట నిలుచుని మాట్లాడగలనని పావలా పవన్‌కళ్యాన్‌కు అసలు సరిగా నిలుచుని మాట్లాడటం రాదని ఆయనెప్పుడూ ఒంగొని ఊగుతూ మాట్లాడుతుంటారని కొన్నేళ్ళుగా పార్టీని స్థాపించిన పవన్ కళ్యాన్ చంద్రబాబుకు దాసోహమై ఆయనను ముఖ్యమంత్రిని చేయటానికి పని చేస్తున్నారని ఇక ప్రజలకు ఏమి సేవ చేస్తారని ఎద్దేవ చేశారు. చంద్రబా బు, లోకేష్, పవన్‌కళ్యాన్ ఎంతమంది కలిసొచ్చినా రాబోవు ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని అడ్డుకోలేరని జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతా రన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జన్మోహ న్‌రెడ్డేకే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే ముఖ్య మంత్రి జగన్మో హన్‌రెడ్డి లక్ష్యం అని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాధిస్తున్న ప్రగతిని చూసి మరోసారి వైసీపీని ఆదరి ంచి ఆశీర్వదిస్తూ ప్యాన్‌ను స్పీడ్‌గా తిప్పండి గెలిపిస్తామని గ్రామసభకు హాజరైన ప్రజలతో రెండు చేతులెత్తి చాటిచెప్పాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కోరటం కొసమెరుపు. ఎంపీపీ భోగాతి మురళీ మో హన్‌రెడ్డి, ఎంపీడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, బిసి కార్పోరేషన్ డైరెక్టర ఆధ్వకేట్ దత్తు, ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర కుమ్మెత లక్ష్మి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైసీపీ రూరల్, పట్టణ కన్వీనర్లు పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, యువజన విభాగం కన్వీనర్ నీలూ రు హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్‌సెల్ కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెల్లాల రమణారెడ్డి, సీనియర్ నాయకులు చుక్క లూరు రామకృష్ణారెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, అనీల్ కుమార్‌రెడ్డి, ముంటిమడుగు సూరి, కొడవండ్ల రామాంజనేయులు, మునగల రంగనాయకులు, రామచంద్ర, ఈశ్వర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, సచివాలయాల ఉద్యోగులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

.హాజరైన ప్రజలు పెన్షన్ దారులు

కీర్తి శేషులు అనంతవెంకటరెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 5,ప్రభాతవార్త: జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,ఎంపీ కీర్తి శేషులు అనంత వెంకటరెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలహారం వేసి ఘననివాళులర్పించడం జరిగింది.రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువు కాటకాలతో ఉన్నప్పుడు అనంత వెంకటరెడ్డి జిల్లాకు త్రాగు నీరు తీసుకురావాలని అప్పుడున్నటు వంటి ప్రభుత్వం మీద జిల్లా ప్రజలకు కలుపుకోని ఉద్యమాలు చేపడుతూ జిల్లాకు త్రాగు నీరు తీసుకురావడం జరిగింది.

అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి బలోపేతం చేయాలని నాయకులకు,కార్యకర్తలకు అభిమానులకు అనంత వెంకటరెడ్డి అడుగు జాడల్లో నడవాలని కోరడమైనది.జిల్లా సీనియర్ నాయకు లు గాజుల వాసు మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు అనంత వెంకటరెడ్డి చేసిన సేవలు మరువలేనివని,అతని యేక్క లడుగుజాడల్లో నడవాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కడియాల ఫకృద్ధిన్, చిన్నప్ప,అబ్బస్,రైతు విభాగం జిల్లా అధ్యక్షులు అమర్,జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల అంజనేయు లు,కోరా నాగరాజు, జిల్లా సెక్రటరీ ఓబులేసు, ఎస్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు, ఆది తదితర నాయ కులు, కార్య కర్తలు అభిమానులు పాల్గొని పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్ర చేస్తూ ప్రభుత్వ ఆసేపత్రి వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

తుంగభద్ర జలాలుతో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

- మండలంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు జనవరి 5 ప్రభాతవార్త

మండలానికి జనవరి నెలాఖరులోగా కృష్ణా-తుంగభద్ర జలాలు తీసుకొచ్చి కొన్నేళ్లుగా మండలంలో నెలకొన్న తాగునీరు సమస్యను శాశ్వతంగా పరిష్కారి స్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలియజేశారు .శుక్రవారం మండలం పరిధిలోని ముట్టాల, పంపనూరు ,పి.యాలేరు, మదిగుబ్బ, తలు పూరు,సనప గ్రామాల్లో కొత్త,పాత పింఛన్లు కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా పంపనూరులో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంకు ఎమ్మెల్యే ప్రకా ష్‌రెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు,అనంతపురం రూరల్ మండలాల పరిధిలోని గ్రామాలు,కాలనీలకు తాగునీరు ఇచ్చేందుకు 95 కోట్లుతో చేపట్టే పైపులైను పనులు ప్రారంభమయ్యాన్నారు.పిఎబిఆర్ నుంచి పైప్‌లైను పనులు నెలాఖరుకు పూర్తిఅయి ప్రజలకు తీగునీరు సమస్యను తీరు తామన్నారు.జనాలు వేసిన ఓట్లుతో గెలిసిన పరిటాల కుటుంబం 20 ఎకరా లు నుంచి 2 వేల ఎకరాలు యజమానులుగా మారారన్నారు. రాప్తా డును పరిటాల కుటుంబం తమ అవసరానికి వాడుకుంటుందన్నారు. వైఎస్ ఆర్ ప్రభుత్వంలో పేరూరు డ్యాంకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నీళ్లు తీసుకొచ్చాం ,హంద్రీ-నీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్ళు నింపిన ఘనత తమ ప్రభుత్వానిదని పేర్కొన్నారు.రైతులకు 6 కోట్లుతో ఉచితంగా బోర్లు వేశాం,పాడి రైతుల కోసం అమ్మ డైయిరీని ఏర్పాటు చేశామన్నారు.ముఖ్యమంత్రి ఆశీస్సులతలో రాప్తాడు నియోజవర్గంకు 17 వేలు ఇళ్లు మంజూరు చేయించామన్నిరు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీనర సింహులు,యంపిపి హేమలత,వైఎస్ఆర్ మండల నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, పార్వతమ్మ,పి.యాలేరు సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఫణిరెడ్డి, వాసు దేవారెడ్డి,మధుసూదన్, లక్ష్మినారాయణ చీమ్నిజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్‌లను పంపిణీ చేస్తూన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

గ్రామ సమస్యలను ఎమ్మెల్యేకు వి వరి స్తూన్న వైఎస్ఆర్ నాయకుడు పాన్నపాటి ప్రకాష్‌రెడ్డి

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పర్యటనను విజయవంతం చేయాలి

బుక్కరాయసముద్రం జనవరి 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గౌతమి పరిశీలించారు.ఉన్నత పాఠశాలలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాలొనుండగా శుక్రవారం సాయింత్రం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గే తో కలసి ఏర్పాను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లడుతూ గవర్నర్ పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లను వెంటనే పూరి చేయాలన్నారు.ఎక్కడా ఒక చిన్న తప్పు జరగకుండా చూడాలన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా దీన్ దయాల్ అంత్యోదయ యెజన,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,పీఎం ఉజ్వల యోజన,స్వమిత్వ, కేంద్రీయ విశ్వవిద్యాలయం తదితర అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబందించిన స్టాల్స్ ఏర్పాట్లు వెంటనే పూర్తిచేయాలన్నారు.జడ్పి ఉన్నత పాఠశాలవద్ద ఫైర్ ఇం జన్ సిద్ధంగా ఉంచాలన్నారు.పోడియం వద్ద కుర్చీల ఏర్పాట్లు,వేదిక అలం కరణ బ్యారికేడ్ల ఏర్పాటు,గ్యాలరీలలో తాగునీటి ప్యాకెట్లు అందించడం గ్యాలరీలను శుభ్రంగా ఉంచడం, డస్ట్ బీన్స్, పబ్లిక్ టాయిలెట్లు, తదితర అన్ని రకాల ఏ ర్పాట్లును పూర్తిచేయాలన్నారు. పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయా లన్నారు. ఒక ఏఎస్పీ, ముగ్గురు డీఎ స్పీలు, 8మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు 250 మంది పోలీసులు 50 మంది స్పెషల్ పార్టీ లన్నారు.నిరంతరం విద్యుత్ సర ఫరా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాల న్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ భవన్ ప్రోటోకాల్ స్పెషల్ ఆఫీ సర్ పరమేశ్వర్, అడిషినల్ ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి,ఆర్డీఓ గ్రంధి వెంకటేష్,డీపీఓ ప్రభాకర్ రావు,తోపాటు వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పర్యటనను విజయవంతం చేయాలి

పోలీసు బందో బస్తు ఉండేలా చూడాలన్నారు.

ప్రతి గడపకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యేసిద్దారెడ్డి

కదిరి టౌన్, జనవరి 5 ప్రభాతవార్త

ప్రతి గడపకు నాణ్యమైన వైద్యం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి-1 గ్రామ సచివాలయ పరిధిలో నూతనంగా నిర్మించిన వెల్‌నెస్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాణ్య మైన విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. సచివాలయ పరిధిలో వెల్‌నెస్ సెంటర్‌ను, ప్రతి మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అర్బన్ పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను నియమించి పేద వారికి కార్పోరేట్ వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నాడునేడు కార్యక్రమం ద్వారా ప్రతి ప్రభుత్వ వైద్యశాలను ఆధునీకరించి అత్యాధునిక వసతులు కల్పించారు. తన తండ్రి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథకంలో రూ.1000 దాటిన ప్రతి జబ్బును చేర్చి పేదవానికి కార్పోరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం శ్రమిస్తూ ప్రజా నాయకునిగా పేరు తెచ్చు కున్న ముఖ్య మంత్రి జగన్‌కి నియోజకవర్గప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు, ఎంపిపి జడ్పిటిసి, వివిధ శాఖల కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఆనాడు మాటిచ్చారు... ఈనాడు మాట మరిచారు..? టిడిపి సీనియర్ నేత పి.జె.ఆర్

అనంతపురం జనవరి 05 ప్రభాతవార్త బ్యూరో

మూతపడిన స్పిన్నింగ్ మిల్ పరిశ్రమను ప్రారంభిస్తామని ఆనాడు మాటిచ్చారు.. ఈనాడు మాట మరిచారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో వేల మందికి ఉపాధి కల్పిస్తున్న స్పిన్నింగ్ మిల్ మూతపడడంతో ప్రస్తుత ఎంఎల్ఎ వెంకటరామిరెడ్డి నియోజకవర్గంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు పాదయాత్ర చేస్తూ ఎంఎల్ఎ అయిన వెంటనే స్పిన్నింగ్ మిల్ తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు స్పిన్నింగ్ మిల్లును సందర్శించిన పాపాన పోలేదన్నారు. 2000 వేలు ఉన్న ఫింఛన్ ను నాలుగున్నర సంవత్సరాలుగా వెయ్యి రూపాయలు పెంచి ఆర్భాటాలకి సభలు పెట్టుకుంటున్న ఎంఎల్ఎ స్పిన్నింగ్ మిల్ మీద ఎందుకు శ్రద్ధ పెట్టలేదన్నారు.ఒక ప్రక్క మున్సిపల్ కార్మికులు మరోవైపు అంగన్‌వాడి వర్కర్లు నిరసనలు స్థానిక ప్రజా ప్రతినిధులకు కనపడలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక హోదా,సిపిఎస్ రద్దు,పోలవరం రాజధాని, జాబ్ క్యాలెండర్,45 ఏళ్లకే ఫించన్,కుటుంబంలో ఎంతమంది చదివితే వారందరికి అమ్మఒడి,మద్యపాన నిషేధం చేస్తామని ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఎంఎల్ఎ వెంకట్రామిరెడ్డి వారి నాయకుడు జగన్ రెడ్డి అడుగుజాడల్లోనే నడుస్తూ స్పిన్నింగ్ మిల్ ప్రారంభిస్తాం అని చెప్పిన హామీ మరిచారన్నారు. వైసిపి పాలన ఆర్భాటమేతప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. చేసేది గోరంత చెప్పేది కొండంత అని ఎద్దేవాచేశారు.

మూతపడిన స్పిన్నింగ్ మిల్లును చూపిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి

ఎమ్మెల్యేకాపు రాజీనామాతో

కాక లేపుతున్న రాయదుర్గం రాజకీయం

మొదటిపేజి తరువాయి... అవసరం ఎంతైనా ఉంది. కావుప రామచంద్రారెడ్డి మొదట్లో ఎన్నో బల్ ఐడియా అను ఫైనాన్స్ సంస్థలో పని చేశారు. ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి చెందిన మైనింగ్‌లో మేనేజర్‌గా పని చేశారు. అప్పట్లో గాలి జనార్ధన్‌రెడ్డికి అత్యంత ఆప్తులుగా ఉన్నారు. ఆ కారణం వల్లే దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్నప్పుడు డిసిసి అధ్యక్షులుగా ఉన్న పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి కాదని కాపు రామచంద్రారెడ్డికి 2009 ఎన్నికల్లో రాయదుర్గం కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో కాపు గెలిచాడు. పాటిల్ వేణుగోపాల్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి తగిన గుర్తింపు ఇచ్చాడు. ఆ క్రమంలో ఆ తర్వాత వైఎస్ఆర్ చనిపోవడం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టడం జరిగిపోయాయి. ఆ సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే నడిచిన ఎమ్మెల్యేలలో కాపు రామచంద్రారెడ్డి ఒకరు, ఆ తర్వాత 2011లో జరిగిన ఉప ఎన్నికల్లో రాయదుర్గం నుంచి వైసిపి తరపున కాపు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో కాపు రాయదుర్గం నుంచి వైఎస్ఆర్‌సిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి కాలువ శ్రీనివాసులపై గెలుపొందారు. వైసీపీలో ఎందరో బిసి మంత్రులు, ఇతర కార్పోరేషన్ చైర్మన్లు ఉన్నప్పటికీ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై తగిన రీతిలో విమర్శలు గుప్పించేవారు కాదని, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చేవాడని అభిప్రాయం ఉంది. వచ్చే ఎన్నికలు టిడిపి, వైసీపీ మధ్య నువ్వానేనా అన్న రీతిలో టగ్ ఆఫ్ ఫైట్ ఉన్నందున అభ్యర్థులు ఎంపికలు ఆచిచూసి వైసీపీ అడుగులు వేస్తోంది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, వైసీపీ పక్కన పెట్టాలని చూసింది. వైసీపీ ఒకటి అనుకుంటే మరొకటి జరిగిపోయింది. ఈ విషయంలో వైసీపీ అధిష్టానం దిద్దుబాటు చర్యలు ఏం తీసుకుంటుందో లేదో చూడాల్సిందే..

సిఎం ఆఫీస్ వద్ద పడిగాపులు కాచినా..

రాయదుర్గం టికెట్ కోసం చరివరి ప్రయత్నం చేస్తూ శుక్రవారం ఉదయం నుంచి సీఎం ఆఫీస్ వద్ద పడికాపులు కాసిన సాయంత్రం వరకు క నీసం ఆపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని టికెట్ ఇచ్చే ప్రసక్తే లేదని అదిష్టానం చేసి చెప్పడంతో ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వైఎస్ జగన్ వెంట మొదటి నుంచి ఉన్నానని చివరకు టికెట్ ఇ వ్వకుండా నమ్మించి గొంతు కోశారని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని వదిలి వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం నుంచి తాను కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి తన భార్య కాపు భారతి ఇండిపెండింట్‌గా బరిలో దింపుతానని ప్రకటించారు. కావున టికెట్ దక్కకపోవడంతో రాయదుర్గం నియోజకవర్గం కాపు రామచంద్రారెడ్డి వర్గీయులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఏది ఏమైనా చివరి వరకు టికెట్ కోసం ప్రయత్నించి తీవ్ర ప్రయత్నాలు చేసినా జగన్‌మోహన్‌రెడ్డి కాపు రామచంద్రారెడ్డికి మొండి చేయి చూపడంతో ఆయన తీవ్ర ఆగ్రహానికి లోనై ఇండిపెండెంట్ రెండు నియోజకవర్గాల్లో బడిలో ఉంటామని ప్రకటించారు. దీంతో రాయదుర్గం రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

ఇక మెట్టు గోవిందర్‌రెడ్డికే టికెట్..?

రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా కాపు రామచంద్రారెడ్డికి టికెట్ నిరాకరించడంతో ఇక ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందర్‌రెడ్డికి రాయదుర్గం వైసిపి అభ్యర్థిగా టికెట్ ఖరారు అయినట్లేనని మెట్టు వర్గం ఉన్నారు. మెట్టును అభ్యర్థిగా అధిష్టానం ఇంకా అధికారికంగా ప్రకటించకపోవడంతో మెట్టుకు లైన్ క్లియర్ అయినట్లేనని ఆ వర్గం పేర్కొంటుంది. రెండు రోజుల నుంచి మెట్టు గోవిందరెడ్డి దాదాపు 15 మంది అనుచరులతో అమరావతిలో తిష్ట వేసి వైసీపీ అధిష్టానంతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. నేడు రేపు వైసీపీ అధిష్టానం మూడో జాబితా అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశం ఉన్నందున వచ్చే జాబితాలో మెట్టు గోవిందరెడ్డి పేరు అధికారికంగా ప్రకటించేందుకు అవకాశం ఉన్నట్టు పేర్కొంటున్నారు. దీంతో రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైకాపా టిడిపి అభ్యర్థులే కాకుండా కాపు రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే పోటీ రసవత్తరంగా మారే అవకాశం ఉంది.

నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ప్రారంభం

మొదటిపేజి తరువాయి... షాదీతోఫా కార్యక్రమం కింద 101 మంది లబ్దిదారులకు 76.95 లక్షలు, వైఎస్ఆర్ కాపు నేస్తం కింద 34 మంది లబ్దిదారులకు 5.10 లక్షలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద 32 మంది లబ్దిదారులకు 7.68 లక్షలు, వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం కింద 93 మంది లబ్దిదారులకు 13.15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అనంతరం లబ్దిదారులకు 4,89,84,106 రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, జెడ్‌పిచైర్‌పర్సన్, తదితరులు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు తమ అభిప్రాయాలను తెలియచేశారు.

ఆర్థిక సహాయంతో ఎంతో ఉపయోగం : సుమలత, నిరీక్షన్‌కుమార్

ఆర్థిక సాయంతో ఎంతో ఉపయోగం కలిగిందని అనంతపురంకు చెందిన సుమలత, నిరీక్షన్‌కుమార్ దంపతులు అన్నారు. తాము ప్రేమ వివాహం చేసుకున్నామని తమకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు కింద లక్ష రూపాయల లబ్ది కలిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం తమ పెళ్లి ఖర్చులకు ఎంతో ఉపయోగపడిందని, పేదల కోసం ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఇందుకు ముఖ్యమంత్రికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

వైఎస్ఆర్ నేతన్న నేస్తం కింద అర్హత లభించింది : డిరే గణేష్

ఉరవకొండ పట్టణానికి చెందిన వైఎస్ఆర్ నేతన్న నేస్తం డిరే గణేష్ మాట్లాడుతూ తాను ఆరేళ్ల నుండి మగ్గం పెట్టుకుని జీవనం సాగిస్తున్నానని 2020లో తనకు వివాహమైన తరువాత రేషన్ కార్డు మంజూరు కావడంతో వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద అర్హత లభించిందన్నారు. తమకు మొదటి సారి లబ్ది కలిగిందన్నారు. వైఎస్ఆర్ నేతన్న నేస్తం కింద 24 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో మరో మగ్గం తీసుకుంటామని ఇందుకు వారు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియచేశారు.

దేశంలో ఎక్కడా లేని విధంగాసంక్షేమ పథకాల అమలు

- జగన్‌ను నిండుమనస్సుతో ఆదరించండి - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, డిసెంబర్ 05, ప్రభాతవార్త

దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ పింఛన్‌లను రూ. 2,750 ఉండి రూ.3000లకు పెంచిన సందర్భంగా కొత్తచెరువు మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అలనాడు పింఛన్‌ను దశల వారీగా రూ.3 వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీను 100 శాతం పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలనే కాకుండా ఎన్నో రకాల ఇవ్వని హామీలను సైతం నెరవేర్చారని కొనియాడారు. రానున్న 2024 ఎన్నికలో ముఖ్యమంత్రి మరోమారు నిండుమనస్సుతో ఆదరించాలన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించానన్నారు. కొత్తచెరువు మండల వ్యాప్తంగా మరో 135 కొత్తపింఛన్లను మంజూరు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేశామని, ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే స్థానిక సచివాలయాలకు వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందనారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాధ,నాగరాజు, ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా ఛైర్మన్ ఆవుతాల రమణారెడ్డి, వైస్ ఎంపిపి సరళ, కన్వీనర్ భాస్కర్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

బుక్కపట్నంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బుక్కపట్నంలో...మండల కేంద్రమైన బుక్కపట్నంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు పింఛన్‌లను రూ.3 వేలకు పెంచిన సందర్భంగా వైఎస్ఆర్ పింఛన్ కానుక కార్యక్ర మానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుక్కపట్నం మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరే 213 పించన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన పింఛన్లతో పాటు మండల వ్యాప్తంగా 7, 814 మందికి నెలకు రూ.3 వేల చొప్పున 2కోట్ల 80లక్షల 60 వేల రూపాయలను ప్రతి నెల పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్ రెడ్డి,జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి రాజు, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుతాల రమణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి సాధనకు చేసిన కృషి మరువలేనిది

మొదటిపేజి తరువాయి... నేత అనంత వెంకటరెడ్డి రాజకీయ జీవితంలో కొనసాగుతున్న సమయంలో జిల్లాలో ఫ్యాక్షన్ తీవ్రత అధికంగా ఉండేదన్నారు. అయినప్పటికీ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయకుండా నేరచరిత్రను ప్రోత్సహించకుండా దివంగత నేత అనంత వెంకటరెడ్డి శాంతి స్థాపన దిశగా రాజకీయాలు చేశారన్నారు. మహానీయుని స్ఫూర్తితో నేటి రాజకీయ నేతలు పనిచేయాలని సూచించారు. నూతన రాజకీయ నేతలకు అనంత వెంకటరెడ్డి మార్గదర్శకులన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లాకు సాగునీటిని తెచ్చిన ఘనత అనంత వెంకటరెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు.

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తమ కుటుంబానికి ఎంతో ఆప్తులని గుర్తు చేశారు. హంద్రీ నీవా సాధనలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ రాజకీయాలు చేశారని, జిల్లాకు పెద్ద మనిషిగా అనంత వెంకటరెడ్డికొనసాగారని కొనియాడారు. డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి,మార్కెట్‌యార్డు చైర్మన్ ఎకెఎస్ ఫయాజ్ వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్నతోపాటు అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు పలువురు వైకాపా సీనియర్ నేతలు, కార్పోరేటర్లు, వివిధ కారోపరేషన్ల డైరెక్టర్లు పాల్గొని అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దివంగతనేత అనంత వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డి, అనంత మీన, ప్రొఫెసర్ విద్యా సాగర్‌రెడ్డి, మాలతి, సువర్ణలతోపాటు పలువురునాయకులు పలు కార్పోరేటర్ల చైర్మన్లు పాల్గొన్నారు.

బాలల సర్వతోముఖాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మొదటిపేజి తరువాయి... అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోబాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు 2022 జీవో ఎంఎస్ నెంబర్ 39 ప్రకారం అదనంగా రాష్ట్ర వ్యాప్తంగా బాల్యవివాహాలన నిరోధక అధికారులను నియమించడం జరిగిందన్నారు. దీంతో పాటు బాలల లైంగిక దాడుల నిరోధక చట్టం 2012 ప్రకారం ప్రతి సంక్షేమ హాస్టళ్ళలోని పిల్లలకు వర్తిస్తోందన్నారు. బాబాల హెల్ప్ లైన్ 1098 ను సంక్షేమ హాస్టళ్ళలో ఏర్పాటు చేయాలని, అలాగే బాలల సంక్షేమ సమితి వివరాలను ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా బాల కార్మికులుగా పని చేస్తుంటే వెంటనే పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని, వసతి గృహాల్లో బాలలకు మంచి గుణాత్మక విద్యనునేరి ప్పించాలని, సెల్‌ఫోన్‌లు, మోటార్ బైక్‌లు, టీవి, మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే దుష్పరిణా మాలను వివరించి వాటికి దూరంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మరీ ముఖ్యంగా మీడియా వార్తా కథనాలపై స్పందించి వాస్తవాలను జిల్లా కలెక్టర్ మరియు కమీషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాలల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిస్తూ బాలలు అన్ని రంగాలలో ఎదిగే విధంగా వారి అభివృద్ధికి తగినంత తోడ్పాటు అందించాలని సూచించారు. అంతకు ముందు సిడబ్ల్యూసి ఛైర్మన్ రామలక్ష్మి, సభ్యురాలు కామేశ్వరీ, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, సంక్షేమ శాఖ అధికారులు బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు.

డైట్ కళాశాల సందర్శన....బుక్కపట్నం డైట్ కళాశాల నందు శుక్రవారం మధ్యాహ్నం బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డా.జె.రాజేంద్రప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాటాల్డఉతూ, లైగింక దాడుల నిరోధక చట్టం, బాలల న్యాయ చట్టం గురించి క్షుణ్ణంగా వివరించారు. వృత్తి ధర్మంలో భాగంగా పిల్లలను తీర్చిదిద్దే క్రమం అనేది చాలా ముఖ్యమైనదిగా గుర్తుంచుకోవాలన్నారు. భారత దేశంలో యువత శాతం కూడా మన రాష్ట్రం, మన దేశంలోనే ఉందని, అందుకే సరైన క్రమంలో బాలల హక్కుల పరిరక్షణ మీరు భాగస్వాములు కావాలని, కేవలం విద్యకుసంబంధించిన అంశాలలోనే క